# జనవరి - 2014
# రాశిఫలాలు
# మీనం

**మొదటి వారం :** ఒక మంచి సంకల్పంతో నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుభవం లేని విషయాలలో అనుభవాన్ని పెంచుకోవడానికి గాను జిజ్ఞాసను కనబరుస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. నిదానమే ప్రధానమన్న విధంగా నడచుకుంటారు. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. ఉపకరించే వర్గం అందుబాటులో ఉండటం వలన వెసలుబాటు లభిస్తుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను అందుకుంటారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**రెండవ వారం :** చేపట్టిన పనులలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరిస్తారు. వివాదాస్పదమైన అంశాలలోనికి మిమ్మల్ని లాగబడే యత్నాలు జరుగుతాయి. ఋణాలు చేయకపోవడమే మంచిది. ఒక మంచి మిత్రుని సహకారం లభిస్తుంది. అర్థంలేని దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. చేసే పనులకు మీ ఊహలకు పొంతన ఉండదు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగినది. చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. ముందు చూపుతో వ్యవహరించకపోవడం వలన వచ్చే నష్టాలు ఎలా ఉంటాయి అన్నది తెలుసుకోగలుగుతారు.

**మూడవ వారం :** ఆర్థిక వ్యవహారాలను నేర్పుగా సర్దుబాటు చేసుకోగలుగుతారు. మీలోని కృషి పట్టుదల అధికమవుతాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాక వాయిదా పద్ధతులలో పూర్తవుతాయి. వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించాలి. మధ్యవర్తిత్వాలు లాభించవు. శుభకార్య చర్చలు పురోగమనంలో ఉంటాయి. ఆశావహ ధృక్పథాన్ని కలిగి ఉంటారు. మరుపు అధికంగా ఉంటుంది. జీవితభాగస్వామితో స్వల్పమైన విభేదాలను గ్రహస్థితి సూచిస్తోంది. కీలకమైన సమాచారాన్ని తెలుసుకుంటారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ఈ వారంలో సూర్యగ్రహణం ఏర్పడుతోంది. గ్రహణ సంబంధిత జాగ్రత్తలు పాటించండి. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే అవకాశాలు కలిసి వస్తాయి. చెల్లింపులకు గాను వత్తిడి అధికమవుతుంది. మీ గుడ్‌విల్‌ను ఋజువు చేసుకోవలసిన విధంగా ఓ సంఘటన చోటుచేసుకుంటుంది. పాత సమస్యలు కొత్తకోణంలో తారసపడతాయి. ప్రత్యర్థులను పరాజయం పాలు చేయాలనుకునే మీ ఆలోచనలు నామమాత్రంగా ఫలిస్తాయి. మీ ఆలోచనా ధోరణిలో కొత్త మార్పులు చోటు చేసుకుంటాయి. సంతాన పురోభివృద్ధిపైన దృష్టిని సారిస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండ చెప్పదగినది.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## మీనం

**మొదటి వారం :** కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తి కాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. సన్నిహితుల సహాయంతో ముందుకు సాగుతారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన. జీవితభాగస్వామి ద్వారా ధన సహాయం పొందుతారు. మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి వ్యాపారాలు ప్రగతిపథంలో  సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి.  రాజకీయ, కళా సాహిత్య రంగాల వారికి సన్మాన సత్కారాలు ఉంటాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**రెండవ వారం :** కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు. నిత్యం హనుమాన్ చాలీసా పఠించడం వలన అనుకూల ఫలితాలు కలుగుతాయి.   బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. పాతబాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకుసాగుతారు.  షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభిస్తాయి. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.  పాత మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ఇంటి యందు ధూపం వేయండి. అందరిలోనూ ప్రత్యేక హోదాను కలిగి ఉండాలని తహతహలాడుతారు.

**నాలుగవ వారం :** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. ఋణాలు కొంత వరకు తీరుస్తారు. పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# మీనం

**మొదటి వారం :** నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్‌వంటి అంశాలు కలిసి వస్తాయి. తనఖాలను విడిపిస్తారు. గతంలో ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ అంచనాలకు విరుద్ధంగా ఒక వ్యవహారం జరుగుతుంది. అయితే ఇందువలన లాభనష్టాలు రెండూ ఉండక పోవడం వలన ఊపిరి పీల్చుకోగలుగుతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీ మనోభావాలు ఇతరులకు తెలియకుండా ఉండేవిధంగా నడవడికను సాగిస్తారు. వాహన యోగ సూచన. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. స్థిరాస్థి వివాదాలు పరిష్కారమ వుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం. తెల్లజిల్లేడు వినాయకున్ని సిద్ధగంధంతో పూజించడం చెప్పదగినది. చాపకింద నీరులా ప్రబలుతున్న శతృవర్గాన్ని ఉపేక్షించరాదని గట్టి నిర్ణయానికి వస్తారు. అందుకు తగిన సన్నాహాలను కూడా చేస్తారు. ప్రకటనలు లాభిస్తాయి. మీ ఆలోచనా విధానంతో ఏకీభవించేవారు ఎక్కువగా ఉంటారు.

**మూడవ వారం :** పరిస్థితులకు అనుగుణంగా మీ అభిరుచులను మార్చుకోగలుగుతారు. ముఖ్యమైన పనులు సాఫీగా పూర్తి చేస్తారు. అవసరమైన సమాచారము కొరకు ధనమును, పాత పరిచయములను ఉపయోగిస్తారు. విదేశములకు సంబంధించిన యత్నములకు ఇతరుల పరపతిని నమ్ముకోవడం కన్నా స్వయం కృషి చేయడం ఉత్తమమని గ్రహించండి. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. దేవాలయసందర్శనం చేసుకుంటారు. గృహం కొనుగోలు వంటి అంశాలు కలిసి వస్తాయి. బహుమతులు, ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది.

**నాలుగవ వారం :** నూతనంగా ప్రారంభించబోయే వ్యవహారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసు కుంటాయి. మీ ఆప్తులలో ఒక వర్గానికి ఆర్థిక సహాయాన్ని అందించవలసి వస్తుంది. మీకు మాట సహాయం కూడా చేయని వారిని ఏమీ అనకుండా వదిలి వేయడం మీ మంచితనమే అయినప్పటికీ దానిని ఎదుటి వారు చేతగాని తనంగా భావిస్తారు. ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు వహిస్తారు. వ్యక్తిగత కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. టీ కప్పులో తుఫాన్ వంటి సమస్యలు చెప్పుకోదగినవిగా ఉండవు. నిత్యం అష్టమూలికా తైలంతో ఇష్టదైవం సన్నిధిలో దీపారాధన చేయండి.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# <u>మీనం</u>

**మొదటి వారం :** ఆర్థిక వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఇంటాబయటా మీ మాటే చెల్లుబాటు కాగలదు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. బంధుమిత్రులతో కలిసి విందు,వినోదాలలో పాల్గొంటారు. వ్యవహారాలలో గోప్యతను పాటించకపోవడం వల్ల వచ్చే ఇబ్బందులను ప్రత్యక్షంగా ఎదుర్కొన వలసి వస్తుంది.

**రెండవ వారం :** ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి. అష్టమూలికా గుగ్గిలంతో ఇంటియందు ధూపం వేయడం శ్రేయస్కరం. జీవిత భాగస్వామి అండదండలు అందుకుంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది. రావలసిన మొండిబాకీలు వసూలవుతాయి.

**మూడవ వారం :** ఓర్పు, నేర్పులను కనబరుస్తారు. ఒకటికి మించి వ్యాపారాలు చేయాలనుకునే మీ ఊహలు బలపడతాయి. ఆర్థిక పరిధులను విస్తృత పరచుకోవడానికి ఏ ఒక్క అంశాన్ని వదలకూడదని దృఢంగా నిశ్చయించుకుంటారు. మూర్ఖులతో వాదించే కన్నా వృథా ప్రయాస మరొకటి ఉండదని అనుభవ పూర్వకంగా ఈ వారం తెలుసుకుంటారు. మొహమాటానికి పోయి మధ్యవర్తిత్వాలు చేస్తారు. కోర్టు తీర్పులు వాయిదాలలో ఉంటాయి. కృషి కన్నా అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముకుంటారు. కుటుంబ పరిస్థితులు సంతాన యోగక్షేమాలు, ఆర్థిక స్థితిగతులు ఇలా ప్రతి ఒక్క అంశం మీద ఆలోచనలు సాగుతాయి.

**నాలుగవ వారం :** మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. స్థలాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. పోటీ పరీక్షలలో మీరు ఊహించిన ఫలితాలు పొందలేరు. ఉద్యోగులకు స్థానమార్పుల సూచన. స్పెక్యులేషన్ లాభిస్తుంది. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. వాహన సౌఖ్యం పొందుతారు. నచ్చని విషయాలను నిర్భయంగా వెల్లడిస్తారు. నిర్మొహమాటంగా వ్యవహరించి కొన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కీర్తిప్రతిష్టలకోసం తాపత్రయపడతారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

# మే - 2014
# రాశిఫలాలు
# <u>మీనం</u>

**మొదటి వారం :** సంతాన, కుటుంబ సౌఖ్యం లభిస్తుంది.ఆస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. నూతన పెట్టుబడులలో నిదానం అవసరం. అనుకోని అవకాశాలు లభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. పారిశ్రామిక, కళారంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.నూతన విద్యల యందు ఆసక్తిని చూపుతారు.చిన్ననాటి మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. నిత్యం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని సిద్ధగంధంతో పూజించండి మరింత మేలు జరుగుతుంది. రాజకీయ నాయకులతో పరిచయాలు ఏర్పడతాయి.

**రెండవ వారం :** మీ ఆలోచనలకు కార్యరూపాన్నివ్వడానికి సంసిద్ధమవుతారు. ప్రకటనలు లాభిస్తాయి. వ్యాపార పరిధులను పెంచుకోవడానికి గాను ప్రచార మాధ్యమాలకు ప్రాధాన్యతనిస్తారు. కారణంలేని చికాకులు ఇరుగుపొరుగు వారితో మాట పట్టింపులు చెప్పుకోదగినవి కాకపోయినా కొంత ఇబ్బందిని కలిగిస్తాయి. ఉష్ణ సంబంధితమైన అనారోగ్య సూచన. విదేశీయానం ప్రయత్నాలు ఉన్నత విద్య, ఉద్యోగ వ్యవహారాలు అనుకూలిస్తాయి. వారాంతంలో ఊరటను కలిగించే సమాచారాన్ని వింటారు. స్థిరాస్తి వివాదాలు ఓ కొలిక్కి రావు. తెల్లజిల్లేడు వత్తులతో గణపతి సన్నిధిలో దీపారాధన చేయండి.

**మూడవ వారం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.ఇంటాబయటా అనుకూల వాతారణం నెలకొంటుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడ తారు. వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు చేస్తారు. సంఘసేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. జీవిత భాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించడం చెప్పదగిన సూచన. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యపత్రములను పోగొట్టుకొనడం లేదా తాత్కాలికంగా కనపడకపోవటం వంటి సమస్యలు సాంకేతిక ఇబ్బందులు సంభవించకుండా జాగ్రత్తలు పాటించండి.

**నాలుగవ వారం :** చర్చలు, ప్రయాణాలు వృత్తి, ఉద్యోగాల పరంగా అధిక శ్రమ వత్తిడికి గురి చేస్తాయి. కుటుంబ పరమైన ఖర్చులు అధికంగా ఉంటాయి. అయితే శృతిని మించి రాగాన పడకుండా జాగ్రత్త పడతారు. ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగి ఉంటారు. సనాతన సాంప్రదాయాల పైన మక్కువ చూపుతారు. నూతన భాషలు నేర్చుకోవాలనుకునే మీ అభిలాష కార్యరూపాన్ని సంతరించుకుంటుంది. వివాహాది శుభకార్య యత్నాలు ఫలిస్తాయి. సత్సాంగత్యం ఏర్పడుతుంది. ఓ సందర్భంలో మీలో వేదాంత ధోరణి నెలకొంటుంది. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజంచండం చెప్పదగిదిన.

# జూన్ - 2014

# రాశిఫలాలు

# <u>మీనం</u>

**మొదటి వారం :** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. సంఘంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందుతారు. ప్రముఖులతో చర్చలు సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. నూతన ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. స్థిరాస్థి వివాదాల నుండి బయటపడతారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకర పరిస్థితి ఉంటుంది. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలు సాగించేటప్పుడు ఆచితూచి వ్యవహరించడం చెప్పదగినది. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మి అమ్మవారిని పూజించండి

**రెండవ వారం :** మీ పరిధులలో లేని పనులను చేసిపెట్టమని విసిగించేవారు ఎక్కువవు తారు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరచ వలసి ఉంటుంది. అవసరాలకు తగినంత ధనాన్ని సమ కూర్చుకోగలుగుతారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. వ్యాపారులకు మధ్యస్తంగా ఉంటుంది. నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారి తీస్తాయి. అవకాశం ఉండి, అవగాహనా లోపం వలన ఒక అంశాన్ని చేజేతులా వదులుకుంటారు.రాజకీయ పరిచయాలు మరింత బలపడతాయి. నిత్యం గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :** ఆర్థిక పరమైన సర్దుబాటులను అద్భుతముగా చేయగలుగుతారు. ముఖ్యమైన శుభకార్యము ను వ్యవహారమును చక్కబెట్టి బరువు బాధ్యతలను దించుకుంటారు. తాత్కాలిక ప్రయోజనముల కొరకు మీకు ఇష్టలేకపోయినా కొందరితో కలిసి పనిచేయవలసి వస్తుంది. విద్యాపరంగా పురోభివృద్ధి బాగుంటుంది. నూతన వైద్యవిధానములు అనుకూల ఫలితములనిస్తాయి. మీ ఆత్మీయులతో సమాలోచనలు చేసి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సకుటుంబంగా వివాహాది శుభకార్యములకు హాజరవుతారు. అధిక శ్రమ చేయకుండానే లక్ష్యసాధనను సాధిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** బంధువులు సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. దీర్ఘకాలిక సమస్యలకు గాను సరికొత్త పరిష్కారమార్గాలను అన్వేషిస్తారు. వేళకు నిద్రాహారాలు కరువవుతాయి. సంతాన విద్యావిషయాలపైన దృష్టిని సారిస్తారు. చెవి,ముక్కు,గొంతు సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>మీనం</u>

**మొదటి వారం :** మంచి మాటలతో మోసగించే వారు మీ దాపులలోనే ఉంటారు. జాగ్రత్తవహించండి. అర్ధంలేని రాజకీయాలతో కాలాన్ని వృధాగా గడుపుతున్న వారికి హితవు చెబుతారు. నలుగురినీ కలుపు కుని కార్యక్రమాలను జయప్రదంగా నడిపించడానికి కృషి చేస్తారు. వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పాత పరిచయాలు ఉపకరిస్తాయి. జమాఖర్చులకు సంబంధించిన వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. పొదుపు యొక్క అవశ్యకతను గుర్తిస్తారు. జీవితభాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు సమసి పోతాయి. ప్రశాంతమైన మనస్సుతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండండి. భూ వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు సంభవిస్తాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. రాజకీయ,కళారంగాల వారికి ప్రభుత్వ పరమైన ఆహ్వానాలు లభిస్తాయి. విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలను సాగిస్తారు. ఉపయుక్తమైన విషయాలను తెలుసుకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** ఈ వారంలో సూర్యగ్రహణం ఏర్పడుతోంది. గ్రహణ సంబంధమైన జాగ్రత్తలు పాటించండి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు నామమాత్రంగా పెరుగుతాయి.. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలకువగా ఉండండి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. క్రయవిక్రయాలను తాత్కాలికంగా వాయిదా వేయడం మంచిది. స్వయంకృతాపరాధములు, పొరపాటు నిర్ణయాలు, నోరు జారుట వంటివి సంభవించకుండా జాగ్రత్త వహించండి. నిత్యం రుద్రకవచం పఠించడం, నాగసింధూరం ధరించడం మీకు చెప్పదగిన సూచన.

**నాలుగవ వారం :** రాబోయే కాలములో చెల్లించవలసిన ధనమును గూర్చి, ఇప్పుడే ఘర్షణ పడవద్దు. ఆర్థిక విషయములలో నిజముగా సహాయపడే వారెవరో మీరు గ్రహించగలుగుతారు. మీలోని వ్యక్తిగత ప్రతిభ, మంచితనము, కష్టపడి పనిచేసే తత్త్వము కార్యాలయములోని ఉన్నతాధికారుల గుర్తింపునకు నోచుకుంటాయి. దూరప్రాంతాలలోని ఆత్మీయుల క్షేమసమాచారం ఆనందం కలిగిస్తుంది. మిత్రవర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు. కోర్టు వ్యవహారాలను సానుకూల పరచుకునే యత్నాలను ముమ్మరం చేస్తారు.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
# <u>మీనం</u>

**మొదటి వారం :** విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. వివాహాది శుభకార్యాలలో సకుటుంబంగా పాల్గొంటారు. లబ్దిని చేకూర్చే విధంగా నూతనమైన ఒప్పందాలను కుదుర్చుకుంటారు. మిత్రబృందంలోని ఒకరికి మంచి అవకాశం లభిస్తుంది. ఇందువలన మీరు కూడా కొంత పరోక్షంగా లాభపడగలుగుతారు. తనఖాలను విడిపిస్తారు. వత్తిడిని కలిగి ఉంటారు. సంతాన విషయమై దీర్ఘాలోచనలు చేస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. నరఘోష అధికంగా ఉంటుంది. ఆహార, ఆరోగ్య నియమాల పట్ల శ్రద్ధను కనబరచడం చెప్పదగినది.

**రెండవ వారం :** కొద్దిపాటి స్పర్థలు వంటివి ఇబ్బందిని కలిగించినా, ముఖ్యమైన కార్యక్రమాలను పూర్తి చేస్తారు. పోరాడిదూరప్రాంత అవకాశములను సాధిస్తారు. ఉద్యోగములో స్థాయి పరపతి పెంచుకొనే యత్నములకుగాను విశేషంగా కృషి చేస్తారు. మీ మీద నిందారోపణలు చేసే వ్యక్తుల విషయంలో జాగ్రత్తలు వహించండి. మీ మాటలకు మంచి తనమునకు గాను సమాజములో మీకు గౌరవప్రతిష్టలు పెంపొందుతాయి. క్రెడిట్‌కార్డ్, పాస్‌పోర్ట్ వంటివి ఇతరులకు అప్పగించొద్దు. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వీరు నిత్యం సరస్వతీ తిలకాన్ని నుదుటున ధరించడం చెప్పదగదినది.

**మూడవ వారం :** చిన్నపాటి ప్రయోజనాలకు కూడా ఎక్కువగా శ్రమిస్తారు. గతంలో ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక నష్టాన్నైనా భరించడానికి సిద్ధపడతారు గానీ పరువు-ప్రతిష్టలకు మాత్రం మచ్చరానివ్వరు. ఆంతరంగికుల సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ఒక మంచి పనికి గాను విరాళాలను సేకరిస్తారు. చట్టపరమైన చిక్కులలో చిక్కుకున్న మీవారిని రక్షించవలసిన బాధ్యత మీపైన పడుతుంది. వ్యక్తిగత వ్యవహారాలలో ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** వ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుతుంది. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. విదేశీ పర్యటన అవకాశాలు ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. ప్రభుత్వ సంబంధమైన చిక్కులను అతియుక్తిగా తప్పించుకోగలుగుతారు. ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లింపులను కాస్త ఆలస్యముగా చెల్లిస్తారు. గృహసంబంధమైన ఖర్చులను తగ్గించే యత్నమును, ఆదాయమునకు అదనపు మార్గములను అన్వేషిస్తారు. దిశా,దశాలేని ఆలోచనలు సాగుతాయి. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
# <u>మీనం</u>

**మొదటి వారం :** తగాదాలు, వివాదాలకు దూరంగా ప్రశాంతంగా  కాలం గడుపుతారు. ఆదాయ, వ్యయాలలో ఏర్పడుతున్న లోటుపాట్లను పూడ్చుడానికి సరికొత్త ప్రయత్నాలను చేస్తారు. ఎంతచేసినా సంతృప్తి చెందని ఒక వర్గం పట్ల మీ నిరసనను వ్యక్తం చేస్తారు. ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటివ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. విస్తృతమైన చర్చలను జరుపుతారు. ఇరువర్గాల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలను రూపుమాపడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక ప్రయోజనాలను వదిలి వేస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :**  రాజకీయ,కళారంగాల వారు గౌరవ సత్కారాలు అందుకుంటారు. డబ్బుకన్నా మానవ త్వానికి విలువనిచ్చి కొన్ని మంచిపనులు చేస్తారు. జీవితభాగస్వామి సలహాతో వ్యాపార విస్తరణ చేస్తారు. ఉద్యగస్తులకు కార్యాలయంలో అనుకూల వాతావరణం ఉంటుంది. మోకాళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు బాధించవచ్చు. తనఖా వస్తువులు విడిపిస్తారు. ఆదర్శప్రాయంగా జీవితం గడపాలనుకొని అందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మిత్రబృందాలను పెంచుకుంటారు.  నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :**  ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. ప్రముఖులను కలుసుకొని కీలక విషయాలపై చర్చిస్తారు. నూతన విద్య,ఉద్యోగావకాశాలు లాభిస్తాయి.   దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. మాటల చాతుర్యంతో కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన వస్తు,వస్త్రాలు కొనుగోలు చేస్తారు.   కుటుంబ సభ్యుల ఉన్నతికి అవిశ్రాంత కృషి చేస్తారు. అప్పులు ఇవ్వడం, అప్పులు తీసుకోవడం రెండూ లాభించవు. నిత్యం లక్ష్మీ తామర వత్తులతో ఇష్టదేవతా సన్నిధిలో దీపారాధన చేయండి.

**నాలుగవ వారం :** పురోభివృద్ధిలో స్వల్ప మందగమనం ఏర్పడుతుంది. ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేయునప్పుడు బాగా పరిశీలించి సంతకాలు చేయడం చెప్పదగిన సూచన. నిత్యం అష్టమూలికా తైలంతో తెల్లజిల్లేడు వత్తులనుంచి దీపారాధన చేయండి. మీ మౌనము మీ సహనము మీకు మేలు చేస్తాయి. శారీరకంగా, మానసికంగా అలసట, పనిభారము అధిగమవుతుంది. స్థిరత్వము, ధైర్యమువలన చాలా ఫలితములు అనుకూల దిశలో పయనిస్తాయి. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. ఆర్థిక వ్యవహారాలలో జీవిత భాగస్వామి తోడ్పాటు మీకు వెసలుబాటు కలిగిస్తుంది.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## మీనం

**మొదటి వారం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మంచి మనిషిగా పేరుపొందుతారు. మాట నిలకడలేని వ్యక్తుల వలన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. మీ సలహాలను, సూచనలను పాటించే వారు ఎక్కువగా ఉంటారు. ఇంటిలో వారి వత్తిడి మేరకు మీకు ఇష్టం లేకపోయినా ఒక పనిని చేయవలసి వస్తుంది. ప్రతిష్టాత్మకమైన ఓ కార్యక్రమానికి గాను ఆహ్వానాలను అందుకుంటారు. దైనందిన జీవితంలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. నిత్యం సిద్ధ గంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి. వారాంతంలో దూరప్రాంత ప్రయాణాలను గ్రహస్థితి సూచిస్తోంది.

**రెండవ వారం :** ఆర్థికంగా చెప్పుకోదగిన లాభాలు ఉండక పోయినా లోటు వుండదు. ఖర్చును అదుపు చేయలేక పోతారు. బంధువుల రాకపోకలు, పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసి రావడం, బాధ్యతలు వరుసగా నిర్వహించవలసి రావడం వలన శారీరకంగా, మానసికంగా వత్తిడికి లోనవుతారు. వ్యాపారాలలో భాగస్వాముల అండదండలు లభిస్తాయి.క్రీడల యందు రాణిస్తారు. లలిత కళలు అభ్యసించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపును ధరించడం చెప్పదగినది.

**మూడవ వారం :** ఆర్థిక విషయ వ్యవహారాలు, వృత్తి ఉద్యోగ, వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మాతృ వర్గీయులు మీ సహాయసహకారాలు అందుకుంటారు. పూర్వంలా కాక కొత్త తరహా ఆలోచనలు చేస్తారు. ఎంత సాధించినా ఇంకా సాధించాలనే తృప్తిలేని ధోరణి మానసిక ప్రశాంతతను దూరం చేస్తుంది. అయితే లాభాలకు కూడా ఇదే కారణం అవుతుంది. వివాహాది శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. దూరప్రాంత ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. స్వల్ప అనారోగ్య సూచనలు. సంతాన పరంగా విశేష శ్రద్ధను కనబరుస్తారు. వారాంతంలో అనేక అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**నాలుగవ వారం :** బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతారు. ఇంటాబయటా అనుకూల వాతావరణం ఉంటుంది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగు చూస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఇళ్లు, వాహనాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. నూతన పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. సన్మానాలు, సత్కారాలతో హడావిడిగా కాలం గడుపుతారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
## <u>మీనం</u>

**మొదటి వారం :** నూతన యత్నాలలో పురోగతి సాధిస్తారు. సంఘంలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో చర్చలు సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. స్థిరాస్థి వివాదాల నుండి బయటపడతారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెల కొంటుంది. వాహనాలు,ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. నిత్యం గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు. విదేశీయనానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా మందడుగు వేస్తాయి. జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు. విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చు చేస్తారు. మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరు గడిస్తారు. సాంప్రదాయాలకు విలువనిచ్చి పాతకాలపు మనిషిగా ముద్రపడతారు. లక్కీడ్రాలు, స్కీములకు దూరంగా ఉండండి.

**మూడవ వారం :** కీలక వ్యవహారాలలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది. కోపతాపాలకు దూరంగా ఉండండి. వ్యాపారాలలో స్వల్పమార్పులు చోటుచేసుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించడం మేలు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. జాయింట్ ఖాతాలు, ఆర్థిక వినియోగ విషయములో శ్రద్ధ వహించండి.

**నాలుగవ వారం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సంతానపరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు. పట్టదలతో ముందుకు సాగి వ్యవహారాలు చక్కదిద్దుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. కీలక విషయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు దూరంగా ఉండండి. దుష్టులకు దూరంగా ఉండటమే మంచిది.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
## మీనం

**మొదటి వారం :** అధికంగా శ్రమించవలసి ఉంటుంది. లీజులు, లైసెన్సులు పొడిగించబడతాయి. చెల్లింపులు, రాబడులు తల నొప్పిగా పరిణమిస్తాయి. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. తింటే ఆయాసం, తినకపోతే నీరసం అన్న చందంగా ఆరోగ్యం ఉంటుంది. వాయిదా పద్ధతులలో కొనుగోళ్ళను సాగిస్తారు. ఒక వ్యవహారంలో కష్టం మీద నష్టం రాకుండా మొత్తానికి బయటపడగలుగుతారు. విద్యాపరంగా అభివృద్ధి గోచరిస్తోంది. ఋణాలు తప్పక పోవచ్చు. వత్తిడి వలన మరుపు అధికంగా ఉంటుంది. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

**రెండవ వారం :** వ్యాపార విస్తరణకు గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలవంతంగా సాగుతాయి. సహోదరీ వర్గంతో మాట పట్టింపులు చోటు చేసుకుంటాయి. విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. కుటుంబ బరువు బాధ్యతలు అధికమవుతున్నట్లు భావిస్తారు. మనస్సు విశ్రాంతిని కోరుకుంటుంది. అన్నింటికీ దూరంగా కొంతకాలం గడపాలనుకున్న పరిస్థితులు సహకరించవు. మానసిక ప్రశాంతతకు గాను ఆధ్యాత్మికతపైన దృష్టిని సారిస్తారు. యోగా, మెడిటేషన్ ప్రకృతి వైద్యం ఉపకరిస్తాయి. ఇరుకున పడకుండా నేర్పుగా సమస్యల నుండి బయటపడగలుగు తారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**మూడవ వారం :** వ్యవహారాలలో ఒకింత ముందడుగు వేస్తారు. ఆహార ఆరోగ్య నియమాల పట్ల శ్రద్ధ అవసరం. వ్యక్తిగత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వివాదాలకు పోకుండా తగ్గి ఉంటారు. క్రమశిక్షణ తప్పుతున్నామనే భావన మీకు కలుగుతుంది. ఋణ యత్నాలు చేయకుండా కలిగిన దానిలో సర్దుబాటు చేసుకోవడం మంచిది. చిన్నచిన్న సమస్యలు కూడా భూతద్దంలో చూస్తారు. మీరు ఊహించుకున్నంత ఇబ్బందికరమైన పరిస్థితులేవీ చోటు చేసుకోవు. చర్చలు, ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వస్తు భద్రతపట్లజాగ్రత్తలు వహించండి. నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి.

**నాలుగవ వారం :** ఈ వారం సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు. ఆర్థిక వ్యవహారాలలో తొందరపాటు తగదు. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు అవసరం. ఇరువర్గాల మధ్య ఏర్పడిన విభేదాలు మీకు లాభసాటిగా పరిణమిస్తాయి. ఒప్పందాలను, ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేయడం చెప్పదగిన సూచన. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.